మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనకు ఐదు ప్రాజెక్టుల ఎంపిక

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:
రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ హైదరాబాద్, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆదేశాల మేరకు వర్చువల్ పద్ధతిలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనలో ఐదు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా విద్యాధికారి రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డిలు తెలిపారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ హుస్సేన్ నేతృత్వంలోని నిపుణుల బృందం, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ శాస్త్రవేత్తలు సంయుక్తంగా మూల్యాంకనం చేసి జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా ఫలితాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో సుదర్శనమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, న్యాయ నిర్ణేతలు, దినకర్, తిరుమల్‌రెడ్డిలు పాల్గొన్నారు. అభిలాష్ గౌడ్ జెడ్పీహెచ్ఎస్ బంజారనగర్ కదిలే బహుళార్థక సాధక నిచ్చెన, జన్నా శ్రావణి కేజీబీవీ తూప్రాన్ మత్తు పదార్థాలను గుర్తించే ఇండికేటర్, సీహెచ్. ప్రణతి కేజీబీవీ తూప్రాన్ స్మార్ట్ స్కూల్ బ్యాగ్, ఆర్. విష్ణునాయక్ జెడ్పీహెచ్ఎస్ టేక్మాల్ వ్యర్థ ప్లాస్టిక్ నుండి ఇటుకల తయారి, ఎస్. విష్ణువర్ధన్ జెడ్పీహెచ్ఎస్ నాగ్సాన్‌పల్లి దొంగతనం చేయడానికి వీలుకాని ఏటీఎం యంత్రం ప్రాజెక్టులు ఎంపికైనట్లు వివరించారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఇంటర్ విద్యార్థి దుర్మరణం

జహీరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఆర్టీసి బస్సు బైక్‌ను ఢీకొన్న సంఘటనలో ఇంటర్ విద్యార్థి తిరిగిరాని లోకాలకు చేరిపోయిన సంఘటన సోమవారం ఉదయం జరిగింది. ఎస్ఐ కే శ్రీకాంత్ కథనం ప్రకారం... పట్టణంలోని రాంనగర్‌కు చెందిన ఈప్తి శ్రీకాంత్ ఆర్ఎల్ఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో విద్యను అందుకుంటున్నాడన్నారు. సోమవారం కళాశాలకు ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో కళాశాల గేఉ లోకి ప్రవేశిస్తుండగా జహీరాబాద్ నుంచి న్యాలకల్‌కు వెళుతున్న జహీరాబాద్ డిపో బస్సు శ్రీకాంత్ బైక్‌ను ఢీకొందన్నారు. ప్రమాదాన్ని గమనించిన కళాశాల సిబ్బంది క్షతగాత్రుడు శ్రీకాంత్‌ను జహీరాబాద్ ఆసుపత్రికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కొరకు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడన్నారు. ఆర్ఎల్ఆర్ కళాశాల ఇద్యార్థి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కళాశాలలో విషాద చాయలు అలుముకున్నాయి.

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

ప్రజావాణిలో 75 దరఖాస్తుల స్వీకరణ

-అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో 75 ధరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించినట్లు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలు అందచేసిన ధరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించామన్నారు. సోమవారం అందిన 75 ధరఖాస్తులలో 25 ధరఖాస్తులు రెవిన్యూ శాఖకు సంబంధించినవి ఉన్నాయని, మితగా 50 ధరఖాస్తులు ఆయా శాఖలకు సంబంధించినవి ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ నగేష్, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించి నివేదిక అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

జిల్లాలోని ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కారానికి చర్యలు తీసుకోవడానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తు లను స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడారు. జిల్లాలో నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఎంతో ఆశతో ప్రజావాణికి వస్తారని వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేయ డం అధికారుల కర్తవ్యమన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తర్వగా పరిష్కరించి నివేదిక అందించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తు లను పరిష్కరించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజావాణికి జిల్లాలోని అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ అర్యా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధయ్యస్వామికి జాతీయ నంది అవార్డు

సిద్ధయ్యస్వామికి అవార్డును అందచేస్తున్న సొసైటీ నిర్వాహకులు

మనూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండలంలోని బోరంచ గ్రామం లోని నల్లపోచమ్మ తల్లి ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధయ్యస్వామి జాతీయ నంది అవార్డును అందుకున్నారు. హన్మకొండ పట్టణంలోని విశ్వకర్మ గాయత్రి సాహితీ నాట్య కళా వేదికలో ఆదివారం నిర్వహించిన అవార్డు పురస్కారాల మహోత్సవంలో యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు సిద్ధయ్యస్వామికి శాలువాతో సత్కరించి నంది పురస్కా రం అందించారు. ఈ సందర్భంగా సిద్ధయ్యస్వామి మాట్లాడుతూ నల్లపోచమ్మ తల్లికి నిత్యం పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నందుకే అమ్మవారి దయతో నంది అవార్డు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో విద్యార్థుల ప్రతిభ

సిద్ధిపేట రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :
జన విజ్ఞాన వేదిక అధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబ రాలు ప్రజ్ఞాపూర్‌లో శనివారం నిర్వహించినపరీక్షలలో సిద్దిపేట పట్టణం భారత్‌నగర్‌లోని శ్రీవాణి స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరి చారు. జిల్లా స్థాయిలో అర్.ఐశ్వర్య టెన్త్, కె.కేదారినాథ్ 9వ, వి.అనన్య 8వ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి లో ప్రథమ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.సత్యం మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అల వర్చుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమోంటోలు అందించి అభినం దించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

విపత్తుల నిర్వహణపై అవగాహన కలగి ఉండాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:
ప్రజలు విపత్తుల నిర్వహణపై అవగాహన కలగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమ వారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఎన్డీఆర్ఎఫ్ జాతీయ విపత్తుల నిర్వహణ రెస్పాన్స్ ఫోర్స్ అధి కారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ విపత్కర సంఘటనలు జరిగినప్పుడు ఏ విధంగా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన ఉండాలన్నారు. ప్రకృతి విపత్తులు, వరదలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, సునామీ, సైక్లోన్, భవనాలు కూలిపోయిన సమయంలో, ఆపదలో ఉన్న సమయాల్లో ఎలా రంక్షించుకోవాలో ఎన్డీఆర్ఎఫ్ టీమ్‌లు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా బేసిక్ టెక్నిక్స్‌ను ప్రజలకు, విద్యార్థులకు, ఉపాధ్యా యులకు, ఉద్యోగులకు మెళకువలను మెదక్ జిల్లాలో ఈ నెల 6 నుంచి 21 వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయని, ప్రజలు ఈ అవకాశాన్నిస సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, మెదక్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, డీఏవో గోవిందు, అద నపు ఎస్పీ మహేందర్, జీఎం డీఐసీ కృష్ణమూర్తి, ఏడీఎఫ్ నర్సింగరావు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రావు, నవీన్, సికిందర్, తహశీల్దార్ శ్రీనివాస్,

మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమానికి 98 అర్జీలు

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:
ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 98 మంది నుండి అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ రాజర్షిషా తెలి పారు. ప్రజావాణి కార్యక్రమంలో 98 ఫిర్యాదులను స్వీకరించగా శేకమ్మ చిన్నఘనపూర్, స్వరూప దొంతి, మల్లయ్య మెదక్, లాల్‌సింగ్ టేక్మాల్ నుంచి ధరణి, భూసమస్యల పరిష్కారం కోసం 52 మంది, కిషన్ భాగ్యమ్మ కౌడిపల్లి, నగేషన జీడిపల్లి నుంచి పెన్షన్‌కోసం 13 మంది, జగన్ నర్సాపూర్, సుజాత మిర్జాపల్లి, తిర్మల్ రామాయంపేట నుంచి ఉద్యోగ, ఉపాధి కోసం 8 మంది, ఇతర సమస్యల గురించి 25 మంది నుంచి అర్జీలు స్వీకరించామని, మొత్తం కలిసి 98 ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదులు త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, డీఆర్‌వో పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శుల నియామకం

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: బీజేపీ మెదక్ జిల్లా నూతన జిల్లా ప్రధాన కార్యదర్శులుగా చిమ్మనమైన శ్రీనివాస్, ఎం.లక్ష్మీనరసింహారెడ్డి, గోడ రాజేందర్‌లను నియమించినట్లు జిల్లా బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ సోమ వారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ప్రకటించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ దేశం కోసం, ధర్మం కోసం నిరంతరం పనిచేస్తున్న నరేంద్ర మోడీని మూడవ సారి ప్రధాన మంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, పార్టీని సంస్థాగతంగా బలోపే తం చేయాలన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎర్రోళ్ల మురళీ యాదవ్, మెదక్ నుంచి పోటీ చేసిన పంజా విజయ్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, నల్లాల విజయ్, సీనియర్ నాయకులు వెలముల సిద్ధిరాములు, ముక్క సుధాకర్, సంగసాని సురేష్, రామాయంపేట మండల ఇంచార్జి తీగల శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు ప్రభాకర్, రాజు, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, నాయకులు చింతల శేఖర్, కల్కి నాగరాజు, ఆకుల రమేష్, గుర్రం ప్రశాంత్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు అబాకస్‌కు విద్యార్థుల ఎంపిక

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: సంగారెడ్డిలో విశ్వం ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జోనల్ లెవెల్ మెదక్ ఉమ్మడి జిల్లా (సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల) అబాకస్ వేదిక్ మ్యాస్ పోటీలలో పెద్దశంకరంపేటకు చెందిన సంస్కార్ విద్యాలయ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల కరస్పా డెంట్ సీతారామారావు సోమవారం తెలిపారు. పెద్దశంకరంపేట సంస్కార్ విద్యాలయం నుండి 14 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొనగా అబాకస్ విభాగంలో నాలుగవ తరగతి చదువుతున్న అంబటి కౌశిక్ మొదటి స్థానంలో నిలవగా, వేదిక్ మ్యాస్‌లో ఏడవ తరగతి చదువుతున్న భానుప్రియ మొదటి స్థానంలో నిలవగా, ఏడవ తరగతి చదువుతున్న రాగం సుధీక్ష ద్వితీయ స్థానంలో నిలిచింది. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వసంత లక్ష్మి, అబాకస్ ఇంచార్జి లావణ్య తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి అబాకస్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

ఈవీఎంల ఎఫ్ఎల్‌సీను పర్యవేక్షించిన కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:
గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్‌ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్‌లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యాంత్రాల పనితీరును ప్రాథమికంగా పరిశీలన (ఎఫ్ఎల్‌సీ) జరిపేందుకు ఈసీఐఎల్‌కు చెందిన 7 మంది సాంకేతిక నిపుణుల బృందం జిల్లాకు చేరుకుంది. ఈ బృందం దాదాపు పది రోజుల పాటు ఇక్కడే ఉండి ఈవీఎంల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్‌ను తెరిపించారు. స్థానకంగా గల 1197 బ్యాలెట్ యూనిట్లు, 947 కంట్రోల్ యూనిట్లు, 911 వీవీ ప్యాట్‌లను నిపుణుల బృదం పరిశీలిస్తుందని ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రాజకీయ పార్టీల ప్రతినిధల సమక్షంలో ఈ ప్రక్రియ కొనసాగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

అనంతరావు కులకర్ణికి ఉత్తమ పిపి ఆవార్డు

సిర్గాపూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండలంలోని వాసర్ గ్రామానికి చెందిన అనంత్‌రావు కులకర్ణి ఉత్తమ పీపీ అవార్డును అందుకున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్‌కు చెందిన ఓ ఘటనలో నిందితుడికి జీవితఖైదు పడేందుకు కృషి చేసినందుకు గాను రాష్ట్ర స్థాయి ఉత్తమ పీపీగా అనంత్‌రావు కులకర్ణిని ఎంపిక చేసి అవార్డును బహుకరించారు. సోమవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో అనంత్‌రావు కులకర్ణికి అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు షికాగోయల్ అవార్డును అందచేశారు. రాష్ట్ర స్థాయి లో 9 మంది పీపీలకు అవార్డులు దక్కాగా సంగారెడ్డి జిల్లా నుంచి అనంత్‌రావు కులకర్ణికి అవార్డు దక్కడం అభినందనీయమని జిల్లా, నియోజకవర్గ ప్రజలు, న్యాయవాదులు అభినందించారు.

అనంతరావు కులకర్ణికి ఉత్తమ పీపీ అవార్డు అందచేస్తున్న దృశ్యం

ఈవిఎంలను పరిశీలించిన కలెక్టర్, రాజకీయ నేతలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
రాబోయే పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్ పనులు కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాంలో సోమవా రం మొదలయ్యాయి. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అదనపుకలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్, గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో అత్యంత అధునాతన టెక్నా లజీతో పకడ్బందీగా నిర్మించిన స్ట్రాంగ్ రూంలో భద్ర పరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లను బయటకు తీసి ఫస్ట్ లెవల్ చెకింగ్ పనులు ప్రారంభించారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్ పనులను కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎలాంటి సందేహం వచ్చిన అడగాలని సూచించారు. స్ట్రాంగ్‌రూం లోపల బయట సీసీ టీవీ పుటేజీని పరిశీలించారు. జిల్లాలో ఈసీఐఎల్ 13 మంది టెక్నికల్ ఇంజనీర్ల బృందంతో దాదాపు 10 రోజుల పాటు ఈ ప్రక్రియ కొనసాగు తుందన్నారు. ఈవీఎం గోదాంలో గట్టి బందోబస్తు, గుర్తింపు కార్డు కలిగిన వారిని మాత్రమే

ఈవిఎంలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు

ఫస్ట్ లెవెల్ చెకింగ్ గదిలోనికి అనుమతించాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రతి ప్రక్రియ ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారమే ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి. ఇమామ్(అత్తు), దాసరి రాజు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట అందోళన చేస్తున్న దృశ్యం

ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలి

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: బెజ్జంకి మండల పరిధి లోని గుగ్గిళ్ల, తిమ్మాయపల్లె గ్రామాల సమీపంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట ఇథనాల్‌కంపెనీ వ్యతిరేఖ పోరాట సమితి అధ్వర్యంలో అందోళన చేపట్టారు. అందోళనలో ప్రజలు,రైతులు పాల్గొని ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఇథనాల్ ఫ్యాక్టరీతో కాలుష్యం పెరుగుతుందన్నారు. కాలుష్యం పెరగడంతో మనుషులు, పశువులు అనారోగ్యగాలకు గురవుతారని తెలిపారు ప్రాణాలకే మప్పుతో పాటు భూగర్భ జలాలు కలుషితం చేసే అవ కాశం ఉన్నందను ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ ఏర్పాటును నిలిపి వేసే వరకు అందోళనలు చేస్తామన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

-ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: శాసన సభ ఎన్నికల సమయంలో విశ్వరూప మహాసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాదిగలకు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ హామీ నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపా ధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చించి మాదిగలకు అనుకూలంగా తీర్పునిచ్చి న్యాయం చేయాలని కోరు తున్నామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తే మాదిగల మద్దతు సంపూర్ణంగా ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్ మెంట్ భూములకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంపూర్ణ పట్టా హక్కులను కల్పించాలన్నారు. గ్రామ పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, డప్పు, చెప్పు వృత్తిదారులకు 4 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. మా డిమాండ్‌లను పరిష్కరించని పక్షంలో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో ఉద్యమ పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శులు ఎర్రోళ్ల సంజీవులు మాదిగ, ఎర్ర లింగం, గుడ్డి కృష్ణ, జిల్లా నాయకులు బాలసాయి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

16న దేశ వ్యాప్త సమ్మె : సిఐటియు

అధికారికి సమ్మె నోటీసును అందచేస్తున్న ఆశవర్కర్లు

పుల్కల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక , ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 16వ తేదీన దేశ వ్యాప్త సమ్మెకు పూనుకుంటున్నట్లు సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యా సాగర్ పేర్కొన్నారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు పిఎస్సీ పరిధిలో సమ్మె నోటును అందచేశారు. ఈ సందర్భంగా విద్యా సాగర్ మాట్లాడుతూ కరోనా కట్టిడికి ముఖ్య పాత్ర పోషించిన ఆశా వర్కర్లులకు నేటికిని ఉద్యోగ భద్రత, కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించలేదని దుయ్యబట్టారు. ఆశా వర్కర్లకు వెంటనే అవసరమైన సౌకర్యాలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటిన ఈ తరుణంలో ఆశలు కనీస వేతానాలు అందుకోలేక అర్దాకలితో కడుపులు మాడ్చుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఉన్నారు.

సర్కిల్ నేర సమీక్ష సమావేశం

నేరాల పురోగతి, దొంగతనాల ఛేదనపై అధికారులకు సూచనలు

హుస్నాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాలకు సంబం ధించిన ఎస్ఐలు, ఇన్విస్టిగేషన్ అధికారులతో సోమవారం సిఐ ఎర్రల కిరణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్కిల్ జరుగు తున్న నేరాలు,వాటి పురోగతి,దొంగతనాలు,వాటి చేదనతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ కోసం వారు తీసుకుంటున్న చర్యలను గురించి అడిగి తెలుసుకుని వారికి పలుసూచనలు చేశారు. సమీక్ష సమావేశంలో హుస్నా బాద్ ఎస్ఐ తోట మహేష్, అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్, కోహెడ ఎస్ఐ సదువాల తిరుపతి, ఇన్విస్టిగేషన్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ కౌన్సిలర్‌గా చిత్తారి పద్మ

హుస్నాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : హుస్నాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ చిత్తారి పద్మను జాతీయ ఉత్తమ కౌన్సిలర్ అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ సోమవారం తెలిపారు. హైదరాబాద్‌లోని జాతీయ కార్యాలయంలో జరిగిన అవార్డు సెక్షన్స్ సమావేశంలో పద్మకు ఎంపిక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణ మాట్లాడుతూ పద్మ హుస్నాబాద్‌లో కౌన్సిలర్‌గా రెండు సార్లు గెలిచి వార్డులోని ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వ హించారని గుర్తుచేశారు.కరోనా విపత్కర సమయంలో బాదిత కుటుంబా లకు అండగా నిలుస్తూ వారికి బియ్యం,నిత్యవపర సరుకులు పంపిణీ చేశారన్నారు.తాను ప్రాతినిత్యం వమిస్తున్న వార్డులో త్రాగునీరు,వీధి ద్వీపాలు,పారిశుధ్యం,హరితహారం,వంటి ఎన్నో సౌకర్యాలు కల్పించి మహిళా ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్న వారి సేవలను గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సూచించారు.ఎంపికైన ఈ అవార్డును ఈనెల 11న తిరుపతిలో జరిగే దక్షణ భారత బహు

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు
కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి: మురళీధర్ రావ్

కంటోన్మెంట్ లలితా నగర్‌లో చాయిపే చర్చలో ప్రసంగిస్తున్న బిజెపి నేత మురళీధర్ రావ్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: దేశ సమగ్రాభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకొని దేశం, ధర్మం సామాజిక గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి దక్కిందని, అందు వల్ల మరో సారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని మధ్యప్రదేశ్ బిజెపి ఇన్‌ఛార్జి మురళీధర్ రావ్ తెలిపారు. ఆదివారం రాత్రి కంటోన్మెంట్ 5వ వార్డు లలితా నగర్‌లో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కన్వీనర్ ముశం దామోదర్ రావ్, ఎం.రాముల ఆధ్వర్యంలో నిర్వహించిన చాయిపే చర్చ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలో ్ల బిజెపి అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా మురళీధర్ రావ్‌కు 2200 సంవత్సరానికి చెందిన శతవాహన కాలం నాటి నాణెమును జ్ఞాపికగా దామోదర్ రావ్ అందజేసి ఘనంగా సత్కరించారు.

వచ్చే ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయం

ఎపి రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఛాంబర్ మాజీ ఛైర్మన్ చిన్నయ్యదొర

సమావేశంలో మాట్లాడుతున్న చిన్నయ్యదొర

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: గతంలో జరిగిన ఎన్నికల్లో ఆనేక హామీలు ఇచ్చి ప్రజల్లో సానుభూతికోసం కొడికత్తి శ్రీను కేసు, మాజీ మంత్రి వివేకానందరెడ్డి గోడ్డలివేటుతో అధికారాన్ని చేజిక్కించుకున్న సిఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఇవే తిరగబడి ఆయన ఓటమికి కారణాలవుతాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఛాంబర్ మాజీ ఛైర్మన్ గొరకపూడి చిన్నయ్యదొర విమర్శించారు. రాష్ట్రంలో సంపూర్ణ మద్యాపాన నిషేదాన్ని అమలు చేస్తానని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని, అందరికి సంక్షేమ పథకాలు వర్తింపజేస్తానని ఇలా లేక్కాపత్రం లేకుండా హామీలు గుప్పించిన జగన్ చేసింది ఏమిలేదని ఆరోపించారు. సోమవారం నాడిక్కడ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతున్నదని, విద్యుత్, బస్ చార్జీలు విపరితంగా పెరిగాయని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రజల ఆస్తుల, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని మూడు రాజధానుల పేరిట అమరావతి ప్రజలను హింసించడం, వేలాది కేసులు పెట్టడం, రోడ్లు ఘోరంగా మారడం, తదితర ఆనేక ప్రజా వ్యతిరేక విధానాలే జగన్ మెడ చుట్టు ఉన్నాయని వీటి కారణంతోనే ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ఆయన హెచ్చరించారు.

అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేయాలి

వృద్ధులకు కళ్ళద్దాలను పంపిణి చేస్తున్న లయన్స్ క్లబ్ మెంబరు నర్సింహులు

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కంటి చూపులేక చికటితో జీవితాన్ని గడుపుతున్న అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తమ వంతు బాధ్యతగా అందరూ కృషి చేయాలని మీర్‌పేట లైన్స్ క్లబ్ మెంబరు పొట్లచెరువు నర్సింహులు విజ్ఞప్తి చేశారు. నేత్రాలు లేని వారి జీవితాలు గాఢాంధకరమేనని, కంటి చూపులేక బాధపడుతున్న వారికి చేయూత నిచ్చి అదుకోవాలన్నారు. శ్రీకర సత్య సహకార సమాఖ్య ఆధ్వర్యంలో కనుకుంట్ల వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం జగ్గంగూడెం గ్రామం వాసులకు సోమవారం నాడిక్కడ ఉచితంగా కళ్ళద్దాలను పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. లయన్స్ క్లబ్‌లు దేశవ్యాప్తంగా అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంతో కృషి చేస్తున్నాయని, ఉచితంగా నేత్రాల పరీక్షలు నిర్వహించి, శస్త్రచికిత్సలు చేస్తున్నాయని, మందులు, కళ్ళద్దాలు ఉచితంగా పంపిణి చేస్తున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపకుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ మాట్లాడుతూ 80 మంది పేదలకు ఉచితంగా కళ్ళద్దాలు పంపిణి చేయడం జరిగిందన్నారు. సభ్యుడు మనగండ్ల శ్రీనివాస్‌గుప్తా, కిష్టయ్య, పి.సురేష్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కండక్టర్, డ్రైవర్లపై దాడి చేసిన వ్యక్తులు అరెస్ట్

ముషీరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఆర్టీసి బస్సు కండక్టర్, డ్రైవర్లపై అకారణంగా గొడవపడి, దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను దోమలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి ఫరూక్‌నగర్‌కు చెందిన ఆర్టీసి బస్సు చాంద్రాయణగుట్ట నుండి రాణిగంజ్ డిపోవైపు వెళ్తూ ఉంది. ఈ క్రమంలో బస్సు ట్యాంక్‌బండ్ చిల్డ్రన్ పార్కు వద్దకు రాగానే మహ్మద్ మజిద్ (32), మహ్మద్ కాసిమ్(29) అనే ఇద్దరు బైకుపై బస్సుకు అడ్డంగా వచ్చి, డ్రైవర్‌తో గొడవ పడ్డారు. అంతేకాకుండా బస్సులోకి ఎక్కి చేతి లో క్రికెట్ బ్యాట్‌లు పట్టుకుని డ్రైవర్‌మీదకు, కండ క్టర్ మీదకు దాడి చేశారు. ఈ దాడిలో కండక్టర్ వి.రమేష్ (45) ఎడమ చెయ్యి విరిగిపోగా, డ్రైవర్ షేక్ అబ్దుల్ షాకూర్ (42) స్వల్పంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసు లు ఘటనా స్థలికి చేరకుని డ్రైవర్, కండక్టర్లను చికి త్స నిమిత్తం గాంధీ హాస్పటల్‌కు తరలించి, నిందితు లను అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

గురుకుల అభ్యర్థుల ఫలితాలు వెంటనే ప్రకటించాలి

ధర్నా చేస్తున్న గురుకుల ఉపాధ్యాయ అభ్యర్థులు

గురుకుల మహిళా అభ్యర్థులు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: గురుకుల పోటీ పరీక్షలు వ్రాసిన అభ్యర్థుల ఫలితాలు వెంటనే ప్రకటించాలని గురుకుల మహిళా అభ్యర్థులు డిమాండ్ చేశారు. సోమవారం గురుకుల పరీక్షలు వ్రాసిన మహిళా అభ్యర్థులు ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులాలలో ఖాళీగా ఉన్న 9,210 పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్షలు నిర్వహించారు కానీ ఫలితాలు మాత్రం నేటి వరకు ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది పురుష అభ్యర్థులు ఆరిజెంటల్ విధానాన్ని అమలుచేసి, ఫలితాలు ప్రకటించాలని కోర్టును ఆశ్రయించటం వల్ల అభ్యర్థులు అందరికీ ఇబ్బంది ఏర్పడిందని అన్నారు. ఆరిజెంటల్ విధానాన్ని అమలుచేయటం అంటే మహిళా అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, మహిళా అభ్యర్థులకు నష్టం కలిగించే విధంగా ఆరిజెంటల్ విధానం సరికాదని, వర్టికల్ విధానంలోనే గురుకుల పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అభ్యర్థులు జ్యోత్స్న, హాస్మ, దీప్తి, సుజాత, మాధురి, ప్రసన్న తదితర అభ్యర్థులు పాల్గొన్నారు.

మెడీ సర్కార్ క్రీడాకారులకు పెద్ద పీట వేస్తూ ప్రోత్సహిస్తుంది

జాతీయ సైక్లిస్ట్ క్రీడాకారుడు మాక్స్‌వెల్ దంపతులకు జ్ఞాపికను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ రాంచదర్ రావు

తార్నాక, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: మెడీ సర్కార్ క్రీడాకారులకు పెద్ద పీఠ వేస్తూ ప్రోత్సహిస్తుందని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. క్రీడాకారులను గుర్తించి గౌరవించాలనే భారత ప్రధాని నరేంద్రమోది పిలుపు మేరకు బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో జాతీయ క్రీడాకారుడిని ఘనంగా సత్కరించారు. తార్నాక విజయపురి కాలనీలో ఉండే జీతీయ సైక్లిస్ట్ మ్యాక్స్ వెల్ ట్రివర్ నివాసానికి రామచందర్‌రావు, మహిళా మోర్చనాయకులు వెళ్లి ఆయన దంతతులను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సంర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ సుమారు పదేళ్లపాటు జాతీయ స్థాయిలో సైక్లింగ్ ఛాంపియన్‌గా ప్రతిభ చాటిన మాక్స్‌వెల్ ట్రివర్ దంపతులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం మహిళా మోర్చ జాతీయ ఇంచార్జి ఇంచార్జి వినితా సింగ్ మాట్లాడుతూ ఎంతో మందికి మాక్స్ వెల్ ఉచితంగా సైక్లింగ్‌లో శిక్షణ ఇస్తూ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. వానతి శ్రీనివవాసన్, స్పోర్ట్స్ ఎనెక్ట్ ప్రోగ్రాం ఇంచార్జి అల్కా మనోజు, కోఆర్డినేటర్ మాక్సివెల్, నాయకులు శ్రీధర్, జాన్ పాల్గొన్నారు.

క్రైస్తవులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన
హామీలను అమలు చేయాలి

తెలంగాణ క్రిస్టియన్ జెఎసి డిమాండ్

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: రాష్ట్రంలోని లక్షలాది మంది క్రైస్తవులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్దం పాటు మొండి చేయ్యి చూపించిందని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ క్రిస్టియన్ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ పాస్టర్ జిలుకర రవికుమార్ కోరారు. జెఎసి ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోని క్రైస్తవుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక చట్టాన్ని తీసుకురావాలని, ప్రతి జిల్లాలో క్రిస్టియన్ భవన్‌ను నిర్మించాలని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న క్రైస్తవులకు ఇంటి స్థలంతోపాటు నిర్మాణానికి రుణం ఇవ్వాలని, పాస్టర్లకు ప్రభుత్వమే ప్రతి నెల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో బిఎస్ఎ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, ఆల్ ఇండియా రెడియో మాజీ డైరెక్టర్ నల్లూరి బాబురావు, ఐపిఎస్ అధికారి కూచిపూడి బాబురావు, మేకల సారయ్య పాల్గొన్నారు.

చెరువుల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది

కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌గౌడ్

అధికారులతో కలిసి పరిశీలిస్తున్న జగదీశ్వర్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ (కుంటా)ను స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి సోమవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్‌గౌడ్ పరిశీలించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువుల అన్యాక్రాంతం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తామని తెలిపారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ (కుంటా)లో చేపట్టాల్సిన సుందరీకరణ పనులను ఇరిగేషన్ అధికారులతో, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ భానుప్రసాద్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గఫూర్, డివిజన్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవిని కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు

మల్లు రవి,రాష్ట్ర ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారులు హర్కర్ వేణు గోపాల్‌రావు కలసిన చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్

చార్మినార్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి,రాష్ట్ర ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారులు హర్కర్ వేణు గోపాల్ రావును చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్ కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినంధించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి

కాంగ్రెస్ నేత శేరి సతీష్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : బి.ఆర్.అంబేద్కర్ అమర జ్యోతి అసోసియేషన్ వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్‌రెడ్డి హామి ఇచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటకు చెందిన అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు సోమవారం సతీష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. స్వర్గీయ సీఎల్పీ నేత పి. జనార్ధన్‌రెడ్డి హయాంలో మా బస్తీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకునిగా మీరు తిరిగి సేవలందిస్తారని ఆశిస్తూ మా అంబేద్కర్ అమర జ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిలువెత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అమ్మవారి గుడికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఆలయం చుట్టూ గ్రిల్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమర జ్యోతి అసోసియేషన్ కమిటీ సభ్యులు పి.కృష్ణ, కరక డాయయ్య, సాయి, కె.నర్సింగరావు, జై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యలో రామమందిర నిర్మాణంతో ఐదు దశాబ్దాల కల సాకారమైంది

బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: అయోధ్యలో రామమందిర నిర్మాణంతో ఐదు దశాబ్దాల కల సాకారమైందని బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ కుమార్ అన్నారు. అయోధ్య రామమందిర దర్శనం కోసం కేంద్రంలో మోదీ ప్రభుత్వం శ్రీరామభక్తులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఆస్ట్రా ట్రైన్-2024' సికింద్రాబాద్ నుంచి బయలుదేరిన రైలులో గాంధీనగర్ డివిజన్ నుంచి పెద్దఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, రామభక్తులు తరలివెళ్లారు.

అయోధ్యలో ఈనెల 20 నుంచి అన్నదాన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరిస్తున్న బాస్ ప్రతినిధులు

హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీని అభినందించిన ఎమ్మెల్యే గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో హనుమాన్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను గాంధీ శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హనుమాన్ నగర్ కాలనీ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఏ చిన్న సమస్య వచ్చిన కార్పోరేటర్ దృష్టికి కానీ, తన దృష్టికి కానీ తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధికి పాటుపడాలని, ఒక ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అధ్యక్షుడు ఎం.విఠల్, ప్రధాన కార్యదర్శి బి.విఠల్, కోశాధికారి వీరేశం, ఎల్లంనాయుడు, నర్సింహులు, ఎర్రన్న, రాము, టైల్స్ శ్రీను, కాశిమ్ యాదవ్, మల్లేష్ యాదవ్, జోగరావు, లోహిత్, అప్పారావు, పర మేష్‌గౌడ్, తిమ్మప్ప, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

55 లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కార్పోరేటర్

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: అంబర్‌పేట డివిజన్‌లోని ప్రేమ్‌నగర్‌లో 55 లక్షల రూపాయలతో నూతనంగా వేయనున్న సిసి రోడ్డు పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పోరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్‌నగర్ పాదయాత్ర నిర్వహించారు. స్థానిక ప్రజలతో కలిసి అక్కడ ఉన్న సమస్యలపై చర్చించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు దుర్గ, రమేష్, భాస్కర్, పార్టీ నాయకులు జాఫర్, సినీయర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేయర్, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు

నగర మేయర్,మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న బజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

అఫ్జల్‌గంజ్,ఫిబ్రవరి 5ప్రభాతవార్త: ఫీల్‌ఖానాలోని చారితాత్మ్క మైన మహాదేవ్ టెంపుల్‌లో స్థలంలో అక్రమ కట్టడాలను కూల్చివేయాలని న్యాయ స్థానం నగర మున్సిపల్ శాఖను ఆదేశించిన్నప్పటికి సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్ రావుగుప్త ఆరోపించారు.ఈమేరకు సోమవారం ప్రజావాణిలో మేయర్ గద్వాల విజయలక్ష్మి,నగర మున్సిపల్ కమీషనర్ రోనాల్డ్‌రోస్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.పరిశీలించి దేవాదాయధర్మాదాయశాఖకు సంబందించిన స్థలంలో అక్రమ కట్టడాలన కూల్చివేస్తామని చెప్పినట్లు ఆయన తెలిపారు.

కళలను, సంప్రదాయాలను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషశయనారెడ్డి

నృత్యకళాకారులను సత్కరిస్తున్న జస్టిస్ శేషశయనారెడ్డి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కళలను, సంప్రదాయాలు అంశాల విషయంలో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషశయనారెడ్డి అన్నారు. సోమవారం నుంచి ఐదు రోజుల పాటు త్యాగరాయ గాన సభ నిర్వహణలో విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి 72వ జన్మదినోత్సవాల సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ శేషశయనారెడ్డి మాట్లాడుతూ ప్రతిభ అనేది ప్రతి ఒక్కరిలో ఉంటుందని,ఆ ప్రతిభను చూపించుకోవడానికి అవకాశాలు లభించాలని, ఇటువంటి వేదికలను ఉపయోగించుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుందన్నారు. కళామతల్లి ముద్దుబిడ్డ డాక్టర్‌కె.వి.రమణాచారి అని అన్నారు. దేశంలో రిటైర్ అయిన తర్వాత కూడా విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదిన వేడుకలను కొన్ని సంవత్సరాల పాటు సాంస్కృతిక సంస్థలు నిర్వహించడం, ఇంత పెద్దఎత్తున గౌరవ, మర్యాదలు పొందడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాట్యగురువు తులసీ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని అలరించింది.

ఉత్తమ కార్మికులకు ప్రశంసా పత్రాలు

మెరుగ్గా పని చేసిన శానిటేషన్ కార్మికులకు ప్రశంషా పత్రాలు అందజేస్తున్న మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్

నార్సింగి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీలో మెరుగ్గా పని చేసిన పారిశుద్య కార్మికులకు చైర్మన్ కస్తూరి నరేందర్ పుదింజ్ ప్రశంషా పత్రాలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ, వాన, చలిలను లెక్క చేయకుండా కార్మికులు శ్రమిస్తుండడం వల్లనే ప్రజలు సమస్యలు లేకుండా ఉంటున్నారన్నారు. రెండు రోజులు చెత్తను ఎత్తకున్నా, కరెంటు, నీరు సరఫరా చేయకున్నా ప్రజలు అల్లాడిపోతారన్నారు. అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయడంలో అంకిత భావంతో పని చేస్తున్న పారిశుద్య కార్మికులు రవి, రాజు, నరేందర్, మహేందర్‌లకు ఉత్తమ కార్మికులుగా గుర్తించామన్నారు. పని చేసిన వారిని అభినందించడం, పని చేయని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఫల్గుణ్ కుమార్ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనమే
కుత్బుల్లాపూర్‌లో గెలుపు: కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ కృతజ్ఞతాయాత్రలో ప్రసంగిస్తున్న కుత్బుల్లాపూర్ మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, ఎంఎల్ఎ కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం చేసిన సేవకు నిలువెత్తు నిదర్శనంగా రాష్ట్రంగర్వించ దగ్గ మెజార్టీతో గెలిపించి ప్రజలరుణం తీర్చుకోలేనిదని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని మానిఖ్యనగర్, మధుసూధన్‌రెడ్డినగర్, ద్వారకానగర్, కాలనీలలో స్థానిక మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్‌తో కలిసి పర్యటించి ధన్యవాదాలు తెలిపారు. గత పదేళ్లుగా ప్రజాప్రతినిధిగా సేవలు అందించిన తనను తిరిగి మూడవసారి ఎన్నికచేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమమే కృతజ్ఞతయాత్ర ఉద్దేశమన్నారు. మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంఎల్ఎ వివేకానంద్ ప్రత్యేకశ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు. సమావేశంలో మానిఖ్యనగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు బి.మహేశ్, కార్యనిర్వాహక అధ్యక్షులురాజేశ్, ఉపాధ్యక్షులు మధు, నాగరాజు, ప్రధానకార్యదర్శి ఎం.డి. ఖలీల్‌బాషా, నాయకులు రామేశ్వర్ రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, నారాయణరెడ్డి, దేవాలయ కమిటీ నిర్వాహకులు వెంకటేశ్‌గుప్తా, సురేశ్, బాల్‌రాజ్, నారాయణరెడ్డి, దామెదర్‌రెడ్డి పాల్గొనగా, మధుసూధన్‌రెడ్డినగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు కె.నాగన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి మధు, నాయకులు కుమారస్వామి, రఘు మారెడ్డి,ఎన్‌విఎస్ మోహన్‌కుమార్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ద్వారకానగర్ అధ్యక్షులు శ్రీనాథ్, నాయకులు సాయిలు, అంజిరెడ్డి, జంగయ్య, మల్లేశ్‌యాదవ్, కళ్శెం శ్రీనివాస్, కృష్ణ, వెంకట్‌రెడ్డి, నర్సింహ్మ, మల్లారెడ్డి, నార్లకంటి బాలయ్య, అక్బర్, ఆంజనేయులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, ప్రధానకార్యదర్శి సత్తిరెడ్డి, కిశోర్‌చారి, సురేందర్‌రెడ్డి, నజీర్, వెంకటేశ్, అజయ్, రాజు, రమణారెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో సిబ్బందిని
బద

దేవాలయం చుట్టు బండ్లు తిరుగుతున్న దృశ్యం

ఘనంగా శంభు దేవాలయం బ్రహోత్సవాలు

కొండపాక, ఫి బ్రవరి 5, ప్రభాతవార్త : దుద్దెడ శంభు దేవాలయం వార్షిక బ్రహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయినాయి. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనం, అ ంకురార్పణ, కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రి దేవాలయం చుట్టు బండ్లు, ట్రాక్టర్లు, కార్లు శకటోత్సవం నిర్వహించారు. కార్యక్రమాల్లో అలయం ట్రస్ట్ సభ్యులు మంచాల శ్రీనివాస్, పెద్దంకుల శ్రీనివాస్, మంచాల కృష్ణమూర్తి, వడ్లకొండ శ్రీనివాస్, గొనె శ్రీనివాస్, దేశాయిరెడ్డి, పెద్ది నర్సయ్య, నర్ర రాఘవరెడ్డి, రాజయ్య, గంగధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి పోటీలు

పోటీల్లో గెలుపొందిన వారికి మెమొటోలు అందిస్తున్న దృశ్యం

కొండపాక, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : ఇంగ్లీష్ భాష టీచర్స్ అసోసియేషన్ కొండపాక శాఖ ఆధ్వర్యంలో సోమవారం కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో డ్రామా, స్పెల్ విజర్డ్ పోటీలను నిర్వహించారు. అనంతరం హెచ్ఎం విఠల్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల నోడల్ ఆఫీసర్, టిఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, తపస్ జిల్లా అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, డిటిఎఫ్ రాష్ట్ర నాయకుడు చద్రభాను, టిపిటీఎఫ్ జిల్లానాయకుడు రామస్వామి ఉపాధ్యాయులు సతీష్, కిరణ్మయి, మహేందర్‌రెడ్డి, మయూరి హాజరై గొలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. డ్రామా పోటీల్లో మొదటి స్థానం లో దుద్దెడ ఉన్నత పాఠశాల విద్యార్థులు, కస్తూర్బ పాఠశాల విద్యార్థులు రెండవ స్థానం నిలిచారు. ఈ నెల 13న జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో వీరు పాల్గొంటారని నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ఇంగ్లీష్ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గజ్వేల్ సిఐకి సన్మానం

సిఐ సైదాను సన్మానిస్తున్న ప్రవీణ్, మహిపాల్‌రెడ్డి

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): గజ్వేల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సైదాను సోమవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శీలసారం ప్రవీణ్, సీనియర్ నాయకుడు మహిపాల్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

సిఐ రంగకృష్ణని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

సిఐ రంగకృష్ణను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు తదితరులు

నర్సాపూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: పట్టణానికి నూతనంగా వచ్చిన సిఐ రంగకృష్ణను సోమవారం కాంగ్రెస్ పార్టీనాయకులు కలిశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ తో పాటు నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు సిఐ రంగ కృష్ణని కలిసి శాలూవాలతో సన్మానించి శుబాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ పాటు ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, మాజీ జడ్పిటిసీ శ్రీనివాస్‌గుప్త, నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేషం, రుస్తుంపేట ఎంపిటిసి అశోక్, నర్సాపూర్ వర్కింగ్ ప్రసిడెంట్ ఉదయ్‌కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్‌గౌడ్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు చార్ల ఆంజనేయులు, యూత్ నాయకులు మోహన్‌దాస్ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, వెంకటేశ్, మోహన్, కౌడిపల్లి మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు నవీన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోడ రాజేందర్

నర్సాపూర్, ఫిబ్రవరి 5.ప్రభాతవార్త: బిజెపి మెదక్ జిల్లా ప్రదాన కార్యదర్శిగా నర్సాపూర్‌కు చెందిన గోడ రాజేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బిజెపి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. గోడ రాజేందర్ మెదక్ జిల్లా బిజెపి పార్టీ ప్రదాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా బిజెపి పార్టీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామక చేసినందులకు గాను బిజెపి రాష్ట్ర నాయకులకు, జిల్లా బిజెపి నాయకులకు ఈ సందర్భంగా గోడ రాజెందర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజెందర్ నియామకం పట్ల పలువురు బిజెపి నాయకులు, కార్యరకర్తలు తమ హర్షం వ్యక్తం చేశారు. ఇదేవిదంగా నిరంతరం ప్రజా సేవలో ఉండి మరిన్ని పదవులు పొందాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

గణితం జీవితంలో ఎంతో ఉపయోగపడుతుంది

-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

గజ్వేల్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): గణితం వల్ల జీవితంలో ఎంతో ఉపయోగం ఉంటుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు మ్యాథమెటిక్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. పరీక్షలో 156 మంది విద్యార్థులు పాల్గొనగా వారికి గణితంకు సంబంధించిన మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యే డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, గణితంలో అపారమైన అనుభవం ఉన్న రామానుజ ఈ భూమిమీద పుట్టడం గొప్ప అనుభూతి అన్నారు. ఎవరు ఏమీ చేయరని, మీ జీవితం మీరే సరిదిద్దుకోవాలని, కష్టపడ్డ కుటుంబంలో నుంచి వచ్చిన ప్రతి ఒక్కరు విద్యలో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో శశిధర్‌రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలి

అబ్జర్వర్ జ్యోతిబుద్ధ ప్రకాష్

గజ్వేల్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా జారీచేసిన వికారాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల రోల్ అబ్జర్వర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ (ఐఏఎస్) గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ములుగు ఫారెస్ట్ కళాశాలకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, గజ్వేల్ ఆర్డీఓ బన్సిలాల్‌లు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం గజ్వేల్ రెవెన్యూ డివిజన్‌కు సంబంధించిన ఈఆర్ఓ, ఎఈఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అబ్జర్వర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో పార్లమెంట్ ఎలక్షన్స్ సంబంధించి ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాల్సిన బాధ్యత మీదే అని, ముఖ్యంగా ఓటరు జాబితాలో కొత్తగా ఓటరు కార్డు పొందిన మరియు ఓటరు కార్డు తొలగించిన వారి జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాకే ప్రక్రియను చేపట్టాలని సూచించారు.

గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో బిఎల్ఓలు ప్రతి ఒక్క ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఏఈఆర్ఓలు చూపించిన ఫాం-6,7,8లను పరిశీలించారు. బిఎల్ఓలు పోలింగ్ స్టేషన్ వారీగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పర్చి ఓటరు జాబితా గురించి చర్చించాలన్నారు.

పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న బిఆర్ఎస్‌వి నాయకులు

భావితరాల దిశా నిర్దేశకులు నేటి విద్యార్థులు

బిఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి పరశురామ్

హుస్నాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : దేశ భావితరాల దిశానిర్దేశకులు నేటి విద్యార్థులు అని బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బొజ్జ హరీష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా హాజరైన పరశరామ్ కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ ప్రచూరించిన ఓటరు అవగాహన పత్రాలను వారికి పంచి ఓటు హక్కు విలువపై వారికి అవగాహన కల్పించి ఓటు అమ్ముకోకుండా నిర్భయంగా వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ యువత విద్యార్థులు రాజకీయంలోకిరావాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నియోజకవర్గ నాయకులు కనగండ్ల అజయ్‌కుమార్, పట్టణ నాయకులు శివ, వంశీ, సాయికృష్ణ, అఖిల్, అజయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె నోటీసు ఇచ్చిన సిఐటియు కార్మికులు

కందుకూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: కార్మికుల న్యాయమైన డిమండ్ సాదనకోసం కేంద్రకమిటీ పిలుపు మేరకు ఈ నెల 16 వతేదీనాడు కార్మికులంతా సమ్మెకు దిగడం జరుగుతుందని తెలుపుతు మండల సిఐటియు ప్రతినిదులు ఆర్డీఓ సూరజ్‌కుమార్. ఎంఇఒ మనోహర్‌లకు సోమవారం సమ్మెనోటీసులను అందజేశారు. ఈ సం దర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్, నాయకులు అందేకార్ కిషన్‌జీలు మాట్లాడుతు కార్మికులు పోరాడి సాదించుకున్న 8 గంటల సమయానికి బదులుగా కార్మికులచేత 12 గంటల సమయన పనిచేయించుకోవడం దుర్మార్గమన్నారు. అదేవిదంగా కార్మికులకు పనికి తగిన వేతనం అందించడం లేదని ముఖ్యంగా మద్యాహ్న బోజ న కార్మికులకు సకాలంలో జీతబత్యాలు, నెలనెల రావలసిన బిల్లులు నెలలు గడుస్తున్న అందించడం లేదని ఉద్యోగ బద్రత లేదన్నారు. పెరిగిన దరలకు అనుగునంగా విద్యార్థులకు అందిచే అహారపదా ర్థాలకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు. ఇలా ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న మద్యాహ్నబోజనకార్మికుల, అశావర్కర్ల, అంగన్‌వాడీ వర్కర్ల, పంచాయతీ కార్మికులు, ఇతర రంగాలలో పనిచేస్తున్న కార్మి కల హక్కుల డిమాండ్ల సాదనకోసం ప్రభుత్వానికి సమ్మెనోటీసు ఇవ్వ డం జరుగుతుందని సిఐటియు అద్వర్యంలో ఈ నెల 16 నిర్వ హించ తలపెట్టిన బంద్ కు కార్మికులంతా అండగా నిలిచి పాలకుల కల్లు తెరిచేలా సంఘటితంగా కలిసి సత్తాను చాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె శ్రీనివాస్, అశ్విని, అండాలు, కళమ్మ, సుజాత, మంగ, లలిత, పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడలో సమ్మె నోటీసు అందజేత

జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 5,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సినియర్ అసిస్టేంట్ షబ్బీర్ ఖాన్‌కు సమ్మె నోటీసును తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయితీ వర్కర్స్ యునియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీకెఎంయు జిల్లా ప్రాధాన కార్యదర్శి బుద్దుల జంగయ్యలు మాట్లాడుతూ ఈ నెల 16వ తేదిన దేశ వ్యాప్తంగ ఉన్న జాయింట్ యాక్షన్ కమిటి పిలుపు మేరకు సమ్మె నిర్వహిస్తున్నట్లు వారు తెలిసారు. సమ్మెలో అంగ న్‌వాడి, ఉపాధి హామీ కూలీలు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయితీ కార్మికులు, మద్యాహ్నా బోజన కార్మికులు, వ్యవసాయ కార్మికులు తప్పని సరిగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రంలో ఏఐటీయుసి మండల అధ్యక్షుడు చిన్నయ్య, గ్రామ పంచాయితీ కార్మికులు పాపయ్య, జంగయ్య, రత్నయ్య, కుమార్, అంజయ్య, రమేష్, ఈద మ్మ, లక్ష్మమ్మ, యాదమ్మ, శాంతమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన సర్పంచ్,వార్డు మెంబర్లకు సన్మానం

చౌడాపూర్ ఫిబ్రవరి 5,ప్రభాతవార్త : ఐదు సంవత్సరాలుగా సర్పం చ్, వార్డు మెంబర్లుగా విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన చాకల్‌పల్లి గ్రామ సర్పంచ్ రాములమ్మ శేఖర్, వార్డు మెంబర్లను గ్రామ స్తులు సన్మానించి పదవి విరమణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాములమ్మ శేఖర్ మాట్లాడుతూ...ఐదు సంవత్సరాల నుండి సర్పం చ్ పదవితో గ్రామపంచాయతీలో చేపట్టిన అభివృద్ధికి సహకరించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. వార్డు సభ్యులు జంగయ్య, ఉప సర్పంచ్ ,చెన్నయ్య, వెంకట్రాములు, లక్ష్మమ్మ, చెంద్రమ్మ, కిష్టమ్మలను గ్రామస్తులు ,నాయకులు సన్మానించారు.

రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలి

తాండూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : కరోనా మహమ్మారి సమయం లో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని తాండూరుకు పలువురు సామాజిక కార్యకర్తలు, నాయకులు రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. తాండూర ప్రాంతానికి చెందిన మహమ్మద్ ముస్తఫా రిజ్వాన్, నిరంజన్, ఇమ్రాన్, నవీన్, విజయేందర్ తదితరులు సోమవారం ఓ ప్రకటనలో కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని, ప్యాసింజర్ రైలును ప్రయాణికుల సౌకర్యార్థం తాండూరు నుండి హైదరాబాద్‌కు రెండు సార్లు నడపాలని కోరారు. ప్రతి రోజు తాండూరు నుండి సుమారు 5వేల మంది ప్రయాణికులు వివిద అవసరాల నిమిత్తం హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఉదయం సమయంలో ప్యాసింజర్ రైలు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగిలు సరిపోకపోవడంతో రిజర్వేషన్ బోగీలలో ప్రయాణిస్తున్నారని, దీంతో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు కూడా ఇబబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ సమస్యలపై సౌత్ సెట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందిచనున్నట్లు తెలిపారు.

పదవీ కాలం ముగిసిన పాలకవర్గ సభ్యులకు ఘనంగా సన్మానం

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త: మండలంలోని అవుశాపూర్ గడువు ముగిసిన పంచాయతీ పాలకవర్గ సభ్యులను సోమవారం కార్యదర్శి సునీత శాలువా కప్పి ఘనంగా సన్మా నించా రు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సునీత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్ ఏనుగు కావేరి ఆధ్వ ర్యంలో పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. సన్మాన కార్యక్రమంలో సన్మానం పొందిన మాజీ సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ అయిలయ్య యాదవ్, మాజీ సభ్యులు కే. వీరేశం, బొడిగే శ్రీనివాస్ గౌడ్, మల్లేశ్, అనురాధ, రవి నాయక్, కుశలవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఎం ప్లెక్సీ దహనం

హుస్నాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై చేసిన అనుచిత వాక్యలకు నిరసనగా సోమవారం రోజున హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్లెక్సీని దగ్ధం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధించి, గడిచిన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి చేసిన గొప్ప వ్యక్తి కెసిఆర్ అని సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఆయన మేదాశక్తితో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపిన తమ నాయకునిపై రేవంత్‌రెడ్డి ఇష్టాను సారంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రిఅని కనీస మర్యాద లేకుండా ఆయన మాట్లాడడం ఆయన దిగజారుదుతనానికి నిదర్శనమన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ నారాపల్లిలో దాదాపు 12 లక్షల 20 వేలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పరిశీలించారు. నారపల్లి గణేశ్‌నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధుల తో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు చైర్మన్ తెలిపారు. అన్ని వార్డుల్లో మౌళిక సదుపాయల కల్పన కొరకు కృషి చేస్తున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన వారిలో చైర్మ న్‌తో పాటు కమిషనర్ పి. వేమన రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, ఏఈ. నరేశ్ పాల్గొన్నారు.

ప్రతివిద్యార్థి ఉత్తమ వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా ఎదగాలి

మోటివేట్ స్పీకర్ రంజిత్ మరియ శ్రీరామ్

మొహినాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి ఉత్తమ వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా ఎదగాలిప్రతి విద్యార్థి ఉత్తమ వ్యక్తిగత్వం కలిగినట్టు వంటి పౌరులుగా ఎదగాలని మోటివేట్ స్పీకర్ రంజిత్ మరియ శ్రీరా మ్ అన్నారు. సోమవారం టిఎస్‌డబ్ల్యు ఆర్ఎస్, జేసి చేవెళ్లలో పదవ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులతో పరీక్షలపై భయ తొలగించడాని కి ఆదేవిధంగా మంచి మార్కులు సాధించడానికి టిఎస్‌డబ్ల్యుఆర్, జేసి ప్రిన్సిపాల్ రమాదేవి అధ్యక్షతన నిర్వహించినటు వంటి వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసిన రంజిత్ దాసరి శ్రీరామ్‌లు మా ట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ఆశయం ఉండాలని ఆ ఆశయ సాధనకు చదువు వజ్రాయుధం వంటిందని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. సాధించడానికి పంచ సూత్రాలు వివరించారు. అదేవిధంగా ఎవరో మార్చాలని కాకుండా ఎవరికీ వారుతనను తాను మార్చుకునే విధంగా గురువులు చెప్పన టువంటి విషయాలను క్షుణ్ణం గా అర్థం చేసుకుంటు, సందేహాలను మోహమాటం లేకుండా నివృత్తి చేసుకుని ఆకలింపు చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా జ్యోతిరావు పూలే అబ్దుల్ కలాం డాబిఆర్ అంబే ద్కర్ లాంటి మహానీయుల యొక్క జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగా లని అన్నారు. ప్రిన్సిపాల్ రమాదేవి, రంజి త్‌శ్రీరామ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

సంపూర్ణ ఆరోగ్యం కోసం మొక్కలు నాటుదాం

కాంగ్రెస్ యువ నాయకుడు బండారు రాజు ముదిరాజ్

నందిగామ, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రాణవాయువు నిచ్చే మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించు కుందామని మేకగూడ కాంగ్రెస్ యువనాయకుడు బండారు రాజు ముదిరాజ్ పిలుపినిచ్చారు. సోమవారం నందిగామ మండలం మేక గూడ గ్రామంలోని సాహిత్య వెంచర్ 10శాతం గ్రామపంచాయతీ భూ మిలో మునైటెడ్ వేఆఫ్ హైదరాబాద్ ట్రస్ట్ వారి సౌజన్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని యజ్ఞంలా చేపట్టారు. ఈకార్యక్రమంలో మధు మతి కాలే ప్రాజెక్ట్ మేనేజర్ సాయికిరణ్ దీపక్ అరుణ్ కుమార్ మైక్రో సాఫ్ట్ శ్రీ చందన, హరి దామోదర్‌రెడ్డి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి అభినందనీయం

చేవెళ్ల ఫిబ్రవరి 5,ప్రభాతవార్త గ్రామాల అభివృద్ధికి సర్పంచుల చేసిన కృషి అభినందనీయమని చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా అన్నారు. చేవెళ్ల గ్రామ పంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా సోమవారం చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాల యంలో విడ్కోలు సమావేశం నిర్వహించారు. చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయం స్పెషల్ అధికారిగా చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటుపడిన పాలకవర్గం సేవలను కోనియాడారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయడం అదృష్టమన్నారు. చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ మాట్లాడుతూ రాజకీయ జీవతంను ప్రసాదించిన చేవెళ్ల ప్రజలను మరువలేనని, ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించిన ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగి యాదయ్య, గ్రామ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు న్యాయ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం

టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్

ఆమనగల్లు, ఫిబ్రవరి05, ప్రభాతవార్త: దేశ సమాగ్రాభివృద్ధికి విఘాతం కల్గిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగెత్తిపోయారని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. అస్థిరతకు కారణమవుతున్న నరేంద్రమోడీ పాలనను చీత్కరించుకుంటున్న ప్రజలు ఎన్డీఏ పాలనకుచరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పట్ల దేశంలో సానుకూల పవనాలు బలపడుతున్నాయని, రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్‌జోడో న్యాయయాత్రకు అన్ని రాష్ట్రాలలో విశేష స్పందనకు అది నిదర్శనమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌జోడోయాత్రకు స్ఫూర్తితో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాలమూర్ న్యాయ యాత్రకు అన్ని ప్రాంతాలలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయిళ్ళ ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలోనే ఉమ్మడి పాలమూరు అభివృద్ధి పథంలో పయనించిందని, పలు ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయాయని కొనియాడారు. సోమవారం ఐదవరోజు పాలమూర్ న్యాయయాత్ర లో కల్వకుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని యాత్రకు సంఘీభావం తెలిపారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రేస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల స్కీంలో రెండు పథకాలు ప్రజాధరణను పొందాయని, త్వరలోనే మరో రెండు పథకాల అమలుకు రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలిపిందని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్యనాయక్, జహాంగీర్‌బాబా, చేగూరు వెంకటేశ్, గురిగళ్ళ లక్ష్మయ్య, హీరాసింగ్, కేతావత్ తులసీరాంనాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, నోట్‌బుక్‌ల పంపిణీ

రామాయంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాపూర్‌లో ప్రధానోపాధ్యాయులు అయిత శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రామాయంపేట స్నేహబంధు ఆధ్వర్యంలో జోన్ చైర్మెన్ ఐరేని రవీందర్‌గౌడ్ తన సొంత ఖర్చులతో త్వరలో జరగనున్న పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేయడం

ఈరక్‌పల్లి పంచాయతీ పాలక వర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

ఈరక్‌పల్లి తాజా మాజీ పాలక వర్గానికి సన్మానం

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండలంలోని ఈరక్‌పల్లి గ్రామ పంచాయతీ తాజా మాజీ పాలక వర్గాన్ని సోమవారం పంచాయతీ కార్యాలయంలో శాలువా, పూలమాలలతో గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. పాలక వర్గం గ్రామానికి చేసిన సేవలపై ఈ సందర్భంగా గ్రామస్థులు కొనియాడారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ విఠల్‌రావు, వార్డు సభ్యులు, నాయకులు ఎగిరెడ్డి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

పండరిపూర్‌కు ప్రారంభమైన భక్తుల పాదయాత్ర

పీఠాధిపతి శ్రీకరణ్ మహారాజ్‌ను ఊరేగిస్తున్న భక్తులు

సిర్గాపూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండలంలోని అంతర్గామా గజేంద్ర భారతి ఆశ్రమ పీఠాధిపతి శ్రీకరణ్ మహారాజన ఆధ్వర్యంలో సోమవారం నారాయణఖేడ్‌లోని శ్రీరామ మందిరం నుంచి భక్తుల పాదయాత్ర ప్రారంభం అయింది. ఈ సందర్భంగా శ్రీకరణ్‌మహారాజ్ భక్తులను ఉద్దేశించి ప్రవచించారు. దాదామహారాజ్ గజేంద్రభారతి మహారాజ్ కృపతో నారాయణ ఖేడ్ నుంచి గత 26 సంవత్సరాలుగా పాదయాత్ర కొనసాగుతోంది. ఏకంబ నుంచి 102 సంవత్సరాలుగా పండరిపూర్‌కు పాదయాత్రగా భక్తులు వెళుతున్నారన్నారు. డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పండరీపూర్ షేగావ్‌లో తెలంగాణ నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం ఆశ్రమం నిర్మించారని, భక్తులు ఆశ్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అప్పారావు శెట్కార్, డిసిసిబి మాజీ చైర్మన్ యం జైపాల్‌రెడ్డి, నాయకులు ఆనంద్ స్వరూప్ శెట్కార్, వివేక్, జడ్పీటిసి సభ్యులు రవీందర్ నాయక్, వెంకట్‌రెడ్డి, సంజీవులు, రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

రెండు నెలలుగా అందని పత్తి పైసలు

చెల్లింపులో సిసిఐ జాప్యం

జోగిపేట మార్కెట్ అధికారులను నిలదీస్తున్న పత్తి రైతులు

జోగిపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: పత్తి పైసల చెల్లింపులో ఎందుకింత జాప్యం చేస్తున్నారని, తమకు రావాల్సిన డబ్బులు సమయానికి రాకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పత్తి సిసిఐకి పత్తిని అమ్ముకున్న రైతులు సోమవాం జోగిపేట వ్యవసాయశాఖ మార్కెట్‌లో అధికారులను నిలదీశారు. సిసికి అమ్మితే డబ్బులు ఎక్కువగా వస్తాయనే ఉద్దేశంతో తాము పత్తిని జోగిపేట సమీపంలో ఎర్రారం జిన్నింగ్‌మిల్‌లో సిసిఐకి అమ్మినట్లు వారు తెలిపారు. ఇప్పటికీ సుమారుగా రెండు నెలలు గడిచిపోయినప్పటికీ తమకు రావాల్సిన డబ్బులుమాత్రం రావటంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటిఇకే తమ డబ్బులకోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేనినప్పటికీ ఫలితంమాత్రంలేకుండా పోతుందని తెలిపారు. కాగా, సిసిఐ అధికారులను డబ్బులు రైతుల అకౌంట్లో జమచేయటంలో జాప్యంపై సంప్రదించగా ప్రధానంగా రైతులయొక్క బ్యాంకు ఖాతాలు ఆధార్‌తో లింక్‌లేనివారికే ఈ ఇబ్బంది వస్తుందని అన్నారు. ఆధార్‌లింక్ ఉన్న అకౌంట్లోనే ఈ డబ్బులు జమ అవుతాయని, కొంతమంది రైతుల అకౌంట్లకు ఆధార్ అనుసంధానం లేదన్నారు. వీటన్నింటిని పరిష్కరించి త్వరలోనే డబ్బులు రైతుల అకౌంట్లో జమఅయ్యేలా చూస్తామని తెలిపారు.

'గావ్ ఛలో అభియాన్'ను విజయవంతం చేయాలి

బిజేపి మండల అధ్యక్షులు కోణం విఠల్

మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షులు కోణం విఠల్

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: గావ్ ఛలో అభియాన్(పల్లెకు పోదాంఅభియాన్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలోని పార్టీ కార్యాలయంలో ఆయా గ్రామాల బూత్ కమిటీ అధ్యక్షులు, గ్రామాలకు సంబంధించిన సభ్యులతో గావ్ ఛలో అభియాన్ వర్క్ షాప్‌పై చర్చ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెకు పోదాం అభియాన్ కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాలలో బీజేపీ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమవ్వాలని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు బండల శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ, బుగుడాల కృష్ణ, సుధాకర్, విజయ్‌కుమార్, సుభాష్, ఆయా గ్రామాల బూత్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల పక్షాన టీజీవీపీ పోరాడుతుంది

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: టీజీవీపీ విద్యార్థుల పక్షాన పోరాడుతుందని టీజీవీపీ మెదక్ జిల్లా అధ్యక్షులు శివకుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఏబీవీపీ విద్యార్థులు టీజీవీపీలో చేరారు. వరప్రసాద్, మున్న, మణికంఠ తదితరులు టీజీవీపీలో చేరారు. ఈ సందర్భంగా టీజీవీపీ మెదక్ జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల పక్షాన టీజీవీపీ చేసిన పనులు చూసి విద్యార్థులు టీజీవీపీలో చేరుతున్నారని తెలిపారు. టీజీబీపీ విద్యార్థుల సమస్యలపై పోరాడుతుందన్నారు.

టీజీవీపీలో చేరుతున్న విద్యార్థులు

ఒరిగిన విద్యుత్ స్తంభం... పట్టించుకోని అధికారులు

కొండపాక, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకొని విద్యుత్ శాఖ అధికారులు. వివరాలు ఇలా ఉన్నాయి. కుకునూరుపల్లి మండల పరిధిలోని రాయవరం గ్రామం నుండి పిటి వెంకటాపూర్ వెళ్తున్న రోడ్డులోని గంప దుర్దయ్య వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభం పూర్తిగా ఒక సైడుకు ఒరిగిపోయి ఉంది. ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభం ఎప్పుడు కిందపడిపోతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది, విద్యుత్ సరాఫర అవుతున్న అ స్తంభం కిందపడిపోతే పొలాల్లో నీరు ఉండడంవల్ల చాలా దూరం వరకు విద్యుత్ షాక్ తగిలి ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైన విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకొని ప్రమాదం జరుకుండా చూడల్సిన బాధ్యత వారిపై

పొలాల్లో ఒకసైడ్‌కు ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభం

బస్వాపూర్ మోడల్ స్కూల్ ముందు ఆందోళనకు చేస్తున్న విద్యార్థులు

సమస్యలు పరిష్కరించాలంటూ విద్యార్థుల ఆందోళన

పుల్కల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్‌లో నెలకొన్న సమస్యలను పట్టించుకోకుండా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ విద్యార్థులు పాఠశాల ముందు సోమవారం ఆందోళనకు పూనుకున్నారు. విద్యార్థుల ఆందోళనకు ఏబీవిబి నాయకులు మద్దతు ప్రకటించారు. విద్యార్థులు తరగతులకు వెళ్లకుండా రెండు గంటలకు పైగా గేటుముందు ఆందోళన చేశారు. ప్రిన్సిపాల్ జ్యోతి హేప్పి బాను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. కనీస మౌలిక సౌకర్యాలు, వసతులు (తాగునీరు మురుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం తదితర) కల్పించకుండా ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నారని, ఫలితంగా విద్యా ప్రమాదాలు దిగజారడం తద్యమన్నారు. విద్యార్థులు ఆందోళనకు పూనుకున్న చోటకు ప్రిన్సిపాల్ చేరుకుని పక్షం రోజుల్లో సమస్యలు అన్ని పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని విద్యార్థులకు హామి చేయడంతో విద్యార్థులు ఆందోళనను విరమించి తరగతి గదుల్లోకి వెళ్లిపోయారు. ఆందోళకు స్వస్తి పలికి తరగతి గదుల్లోకి వెళ్లిన విద్యార్థులను ఉపాధ్యాయురాలు పర్విన ఆందోళకు ఎందుకు దిగారని ఓ విద్యార్థి చెంపను చెళ్లు మనిపించారు. విషయం తెలుసుకున్న ఏబివిపి విద్యార్థులు ప్రిన్సిపాల్ వద్దకు చేరుకుని ఆందోళనకు సై అనగా ప్రిన్సిపాల్ ఉపాధ్యాయురాలి తరఫున క్షమాపణలు చెప్పారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు : సిఐ

తోటపల్లి వాగును పరిశీలిస్తున్న సీఐ కిరణ్

హుస్నాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవవార్త : హుస్నాబాద్ సర్కిల్‌లోని హుస్నాబాద్, కోహెడ,అక్కన్నపేట మండలాల్లో అక్రమంగా ఇపుక రవాణా చేస్తే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎర్రల కిరణ్ అన్నారు. సోమవారం రోజున హుస్నాబాద్ మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని తెలుసుకున్న ఆయన మండలంలోని తోటపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారి వివరాలను సేకరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 5 ట్రాక్టర్‌లను తమ సిబ్బంది ఆదివారం పట్టుకుని సీజ్ చేసి మైనింగ్ అధికారులకు అప్పగించిన విషయాన్ని గుర్తు చేశారు. అనుమతి లేకుండా సర్కిల్ పరిధిలో ఇసుక,మట్టి లాంటివి తరలిస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మొగి పురుగు నివారణకు రైతులు సూచనలు పాటించాలి

-మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి

మర్కుక్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): వరికి ఆశించే మొగిపురుగు నివారణకు రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని మర్కుక్ మండల వ్యవసాయాధికారి టి.నాగేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారుమడిలో మొగి పురుగు ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే ఈనిన తర్వాత తెల్లకంకులు బయటకు వస్తాయని అన్నారు. ఆలస్యంగా లేదా ముందురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటలకంటే ఎక్కువ, నత్రజని తక్కువగా వాడటం వల్ల కాండం బలహీనం కావడం ఈ పురుగు ఆశించడానికి అనుకూలమని తెలిపారు. ముఖ్యంగా యాసంగి వరి పైరులో ఎక్కువగా ఆశిస్తుందని అన్నారు. రైతులు వారి నాటిన 10 నుంచి 15 రోజుల మధ్యలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు లేదా బరోజ్ 3 కిలోలు గుళికలు లేదా ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు లేదా పిప్రోనిల్ 6 కిలోల గుళికలు 10 కిలోల ఇసుకలో కలిపి చల్లుకోవాలని అన్నారు. అంకురం నుండి చిరు పొట్ట దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి 2 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్‌సి 0.3 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు విష్ణువర్ధన్, రజినీకాంత్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాలు

బాబా బురానుద్దీన్ షా రహమతుల్లా అలే దర్గాను దర్శించుకుంటున్న భక్తులు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: పట్టణంలోని ఈద్గాలో బాబా బురానుద్దీన్ షా రహమతుల్లా అలై ఉర్సు ఉత్సవాలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. దర్గా నిర్వాహకులు మొహమ్మద్ నజీరుద్దీన్ సమక్షంలో దర్గాకు చేరుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉర్సు ఉత్సవాలను పురష్కరించుకుని దర్గాపై ఫాతిహా, చాదర్ గుల్ సమర్పించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దర్గాను వేడుకున్నట్లు నిర్వహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నసరుద్దీన్, సోహెలుద్దీన్, ఇమ్రానుద్దీన్, చాంద్‌హుస్సేన్, పాషా, ఖలీల్, పాషా మియా, లాలూ, ఏజాస, ఫారుక్, తాహెర్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా శ్రీకాంత్‌రెడ్డి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇంచార్జిగా రామచంద్రాపురం పట్టణం బిహెచ్ఈఎల్‌కు చెందిన ఎన్.శ్రీకాంత్‌రెడ్డిని సోమవారం అధిష్టానం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ ఆదేశాలమేరకు అన్ని గ్రామాల్లో పర్యటించి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని, సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చర్యలు తీసుకుంటామని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ విజయ్ కుమార్‌రెడ్డి

రాష్ట్ర స్థాయికి ఎంపికైన సెయింట్ జోసఫ్ పాఠశాల ప్రాజెక్టు

హుస్నాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : పట్టణంలోని సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని పి.నవ్య రూపొందించిన మల్లిబుల్ అగ్రికల్చర్ మిషన్ ప్రాజుక్టు రాష్ట్ర స్థాయి ప్రేరణ మనక్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం ప్రాజెక్టు రూపొందించిన నవ్యతోపాటు సైన్స్ ఉపాధ్యాయురాలిని అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి1,2వ తేదీలలో జిల్లా స్థాయి ప్రేరణ మనక్ పోటీలు నిర్వహించగా ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నుండి 15 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎన్నికకగా అందులో హుస్నాబాద్ నుండి పాఠశాల రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సైన్స్ కార్యకలాపాలపై దృష్టిపెట్టాలన్నారు. రాష్ట్ర స్థాయికి ఎన్నికైన విద్యార్థి త్వరలో జరగబోయే ప్రేరణ మనక్ కార్యక్రమంలో పాల్గొంటుందని సూచించారు. విద్యార్థి రాష్ట్ర స్థాయిలో సైతం సత్తా చాటి జాతీయ స్థాయిలో ప్రదర్శన ఇవ్వాలని ఆకాంక్షించారు.

జడ్పి వైస్ చైర్మన్‌పై అనుచిత వాఖ్యలు

కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త : సామాజిక మాధ్యమంలో ఒక వ్యక్తి చేసిన వాఖ్యలు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లాయి. వివరాల్లోకి వెళ్తే సోమవారం సిద్దిపేట జిల్లా వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డిపై సామాజిక మాధ్యమమైన వాట్సప్ గ్రూప్ తెలంగాణ రెడ్డి కుటుంబం అనే గ్రూపులో గోపు సతీష్‌రెడ్డి అనే వ్యక్తి అనుచిత వాఖ్యలు చేశారని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన గద్దల రమేష్‌లు సోమవారం ఎస్ఐ తోట మహేష్‌కు ఫిర్యాదు చేశారు. గ్రూపులో సతీష్‌రెడ్డి చేసిన వాఖ్యలె చట్టరీత్య చర్యలకు అనుకూలంగా ఉన్నాయని కావున అతనిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

శ్రీనివాస్‌నగర్‌కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న పుష్పనగేష్

రామచంద్రాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోనిశ్రీనివాస్ నగర్ కాలనీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను (గ్రౌండ్ డ్రైనేజి) కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జలమండలి అధికారులతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. అభివృద్ధి పనులు నాణ్యవంతంగా త్వరిత గతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని బాధ్యులను కార్పోరేటర్ ఆదేశించారు. కాలనీలో త్వరలోనే సిసి రోడ్డు పనులు సైతం నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ జనార్ధన్, ఇంజనీరింగ్ విభాగ ఏఈ ప్రభు, కాలనీ వాసులు నాగులుగౌడ్, శ్రీను, అశ్విని, బిందు, సీఎం మల్లేష్, మహిపాల్, అలీబాబా, మహేష్, నర్సింహా, చంద్రకళ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గవర్నమెంట్‌లో దళితునికి దక్కని గౌరవం

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల గ్రామం వద్ద ఈనెల 2వ తేదీన కొండపోచమ్మ సాగర్ నుండి కూడవెల్లి వాగులోకి గోదావరి జలాలు విడుదల చేయడం జరిగిందని, అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రొటోకాల్ పాటించకుండా ఈ కార్యక్రమం చేపట్టడం బాధాకరమని జెడ్‌పిటిసి పంగ మల్లేశం పేర్కొన్నారు. గజ్వేల్ జెడ్‌పిటిసిగా ప్రజల చేత ఎన్నుకోబడిన తనకు చెప్పకుండా కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంత వరకు సమంజసమని అన్నారు. అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రొటోకాల్ పాటించకపోవడం చూస్తుంటే దళితున్ని అవమానించినట్లే అవుతుందన్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ ఈఈ నారాయణను ఫోన్‌లో అడుగగా తనకు తెలియదని ఎస్‌సి వేణుకు తెలుసని చెబుతూ దాటవేస్తున్నట్లు తెలిపారు. తాను దళితున్ని అయినందున ఈ విధంగా అవమానపర్చడం చాలా బాధగా ఉందన్నారు. ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మెకానిక్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): స్టార్ టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా కొడకండ్ల గ్రామానికి చెందిన ఎనకపల్లి అనిల్‌ను మెకానిక్ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా నర్సింలు, సహాయ కార్యదర్శిగా విష్ణు, మల్లేశం, ఖాజాపాషా, కోశాధికారిగా రాజు, బి.స్వామి, సలహాదారులుగా నర్సింలు, ధన్‌రాజ్‌సింగ్, గౌరవ అధ్యక్షునిగా ముక్రమ్, సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా అశోక్, మోయిన్‌పాషా తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ మెకానిక్ సభ్యులు అందరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చేస్తానన్నారు.

మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

26న అంగన్‌వాడీల దేశవ్యాప్త సమ్మె

జోగిపేట, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త: ఈ నెల 26న అంగన్‌వాడీల దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు సిఐటియు అందోలు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ తెలిపారు. ఈ మేరకు జోగిపేట సిడిపివోకు సమ్మె నోటీసును సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీలపై చిన్నచూపు చూపెడుతుందని, బడ్జెట్‌లో ఐసిడిఎస్ రక్షణకు నిధులు కేటాయించకపోవటం శోచనీయమన్నారు. దేశవ్యాప్త సమ్మెలో అంగన్‌వాడీలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రక్తదానం ప్రాణ దానంతో సమానం

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : సిద్దిపేట వాసవీక్లబ్, వనిత క్లబ్ అధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ అసుపత్రి బ్లడ్ బ్యాంకులో సోమవారం రక్తదాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్ డిస్ట్రిక్ట్ జైంట్ ట్రెజరర్ పుల్లూరు శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణాదానంతో సమానమన్నారు. అరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునని రక్తదానంతో ఎలాంటి అనారోగ్య సమస్యలు రావాన్నారు. భవిష్యత్‌లో క్లబ్ అధ్వర్యంలో మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. రక్తదానం చేసిన ఎల్లారెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, యాదగిరిరెడ్డిలను అభినందించారు. వనిత క్లబ్ అధ్యక్షురాలు మరియాల వాణి మాట్లాడారు. కార్యక్రమంలో వాసవీక్లబ్, అర్యవైశ్య మహిళా విభాగం నాయకులు, పుల్లూరు సుష్మ, డాక్టర్ స్వాతి, అంజనేయులు, ఇమ్రాన్,స్వామి, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

గడిపెద్దాపూర్ విద్యార్థులకు స్పోర్ట్స్ షూ పంపిణీ

అల్లాదుర్గం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండలంలోని గడిపెద్దాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందుకుంటున్న 260మంది విద్యార్థులకు సోమవారం కూకల్‌పల్లి ఈఎన్‌టి ఆసుపత్రి డాక్టర్ రావ్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా స్పోర్ట్స్ షూలు, జామెంట్రీ బాక్కులు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ గడిపెద్దాపూర్‌లోని బట్టు నరసింహరాజు ఈఎన్టీ ఆసుపత్రి మేనేజర్‌తో సంప్రదించి పేద విద్యార్థుల సాధికారత కొరకు ఆసుపత్రి వారు తమ వంతు సహాయం చేసేలా కృషి చేశారని కొనియాడారు. ఈఎన్టీ సంస్థ వారు విద్యార్థులకు సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఆసుపత్రి మేనేజర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అందుకోవాలని, ఉన్నత స్థాయిలో ఉండేలా ప్రతి ఒక్కరు విద్యను ఆర్జించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకరిస్తామన్నారు. కార్యనరకమంలో భట్టు రవి, సాయిలు, ప్రసాద్, విఠల్, పాషా, రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, పీటి దేవానంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కొల్చారం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగంపేట గ్రామంలోని గోపిగారి ఈశ్వర్‌గౌడ్ మృతి చెందిన విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అధ్యక్షులు గొండ కృష్ణ, వెంకట్‌గౌడ్‌లు తెలపడంతో అట్టి విషయాన్ని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ తెలపడంతో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తనవంతుగా కొంత ఆర్థిక సహాయం పంపడంతో సోమవారం రంగంపేట గ్రామానికి వెళ్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో బాధత కుటుంబ సభ్యులు గోపిగారి అశోక్‌కు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మూడు రోజుల క్రితం కుమారుడు మరణించడం, సోమవారం తనరడి మరణించడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్, సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమం, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, నాయకులు వెంకట్‌గౌడ్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఆగంగౌడ్, మందాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజయ్యగౌడ్, గోపిగారి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ప్రభాకర్ ఇటివల రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి డబ్బులు చాలా ఖార్చు అవుతున్నాయని, తలకు సర్జరి నిర్వహించాల్సి ఉందని, బాదిత కుటుంబసభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తూప్రాన్ పట్టణానికి చెందిన రాధిక దయాగ్నోస్టిక్ సెంటర్ డాక్టర్ శ్రీధర్ సోమవారం రూ.20వేలను పంపించగా పట